# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 14 సెప్టెంబరు, 2026 | పేజీలు :06


## వర్షాలతో భీముని జలపాతం పరవళ్లు



వివరాలు మెయిన్‌లో...

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### గ్రామాల్లో ఒకే విగ్రహం ఏర్పాటుచేస్తే పర్మినెంట్ షెడ్‌ను ఏర్పాటు చేయిస్తా: మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** విఘ్నేశ్వరుడు దేవుడే కాకుండా ప్రజలందరికీ మార్గదర్శకుడని మాజీమంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా పెట్టామన్నది ముఖ్యం కాదని ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు. ఊరికి ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజించాలని తాను గతంలో చెప్పానని గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా, వార్డులోనైనా ఒక్కటే ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే తాను పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని పిలుపునిచ్చారు... రసాయనలతో కూడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేయడంతో నీళ్లలో ఉండే జీవరాశులు చనిపోవడంతో పాటు భూమి కలుషితమై ప్రజా ఆరోగ్యానికి కీడు చేసే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు... వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు ఉన్నాయి.ఆయన పెద్ద తల గొప్పగా ఆలోచించమని చెబుతుంది... పెద్ద చెవులు ప్రజల మాట వినాలని చెబుతాయి... చిన్న కళ్ళు లక్ష్యంపై దృష్టి పెట్టాలని చెబుతాయి.ఆయన తొండం. పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని నేర్పుతుంది. అందుకే గణపతి కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదు మన జీవితానికి మార్గదర్శకుడన్నారు..ప్రకృతిని ప్రేమిం చి, పుష్పాలను ప్రేమించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ వారి దన్నారు. దక్షిణ భారతదేశంలోనే అమర్నాథ్ అన్నా సేవ సమితి ప్రసిద్ధిగాంచిందన్నారు.అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలందించడం గొప్ప విష యమన్నారు. అలాగే ప్రకృతిని ప్రేమిస్తూ 16 సంవత్సరాలుగా సి ద్దిపేటలో ప్రతి సంవత్సరం పదివేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయ డం అభినందనీయమన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ముం దు విఘ్నేశ్వరుని పూజించే చేపడుతామని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వా దంతో ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటు న్నానారు.విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి.వినాయక చవితి పర్వదినాన్ని ప్రజల ంతా కుటుం బసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది, పూజించేది విఘ్నేశ్వరుడినే... ఆ దేవుడి అనుగ్రహంతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరా లన్నా రు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.. మట్టి గణపతి ప్ర తిమను పూజించాలి 'మట్టి గణపతే మహా గణపతిని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి అధ్యక్షులు నంది నిశ్రీనివాస్, చీకోటి మధుసూదన్, మాంకాల నవీన్‌కుమార్, కొర్తి వాడ లక్ష్మ ణ్.పూజల వెంకటేశ్వర్‌రావు, శరభయ్య, శ్రీకాంత్, లింగమూర్తి, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్నవరానికి పర్యాటకుల వెల్లువ

### బోటు షికారుతో .. బ్రిడ్జిపై సందడితో లక్నవరం కళకళ




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** వరుస సెలువులతో లక్నవరం సరస్సు పర్యాటకుల తో కిటకిటడింది రెండో శనివారం ఆదివారం సోమవారం చవతి వరుస సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు లక్నవరం సరస్సుకు తరలివచ్చారు కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ప్రకృతి అందాల మధ్య సేదతీరుతూ ఆనందంగా గడిపారు ఉదయం నుంచే పర్యాటకుల రాక ప్రారంభమైంది సరస్సు పరిసర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి పిల్లలు యువతతో పాటు కుటుంబ సభ్యులు లక్నవరం అందాలను వీక్షించేందుకు ఆసక్తి చూపారు సరస్సు చుట్టూ ఉన్న పచ్చని ప్రకృతి ఆహ్లాదకరమైన వాతావరణం నీటి అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి లక్నవరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచే సస్పెన్షన్ బ్రిడ్జిపై పర్యాటకులు సందడి చేశారు బ్రిడ్జిపై నడుస్తూ సరస్సు అందాలను వీక్షించారు పలువురు సెల్ఫీ ఫోటోలు దిగుతూ ఆహ్లాదకరమైన క్షణాలను ఆస్వాదించారు బ్రిడ్జిపై నుంచి కనిపించే సరస్సు చుట్టుపక్కల ప్రకృతి దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించుకున్నారు సరస్సులో బోటు షికారుకు పర్యాటకులు ఆసక్తి చూపారు కుటుంబ్ర సభ్యులు స్నేహితులతో కలిసి బోటులో విహరిసూకత సరస్సు అందాలను అస్వాదంచారు చిన్నరులు యువత బోటు షికారుతో ఉత్సాహంగా గడిపారు దీంతో లక్నవరం సరస్సుపరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది వరుస సెలువుల నేపథ్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకుల రాకతో లక్నవరం సరస్సు పరిసరాలు కళకళలాడాయి కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతి ఒడిలో సెలవులను ఆస్వాదించేందుకు పలువురు లక్నవరాన్ని ఎంచుకోవడంతో పర్యాటక ప్రాంతానికి మరింత కళ వచ్చింది.

## వాతావరణ హెచ్చరికల నిమిత్తం ముందస్తు జాగ్రత్తలు


### టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**ప్రజాపక్షం/ వరంగల్ :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అతి భారీ వర్షాలు, జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. భారీ వర్షాల నేపద్యం లో జిల్లా కలెక్టర్ సంబధిత అధికారులతో ఆదివారం సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి, ముందస్తు జాగ్రత్త ల నిమిత్తం జిల్లా ప్రజల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కల్వర్టులు, వంతెనల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, అధికారులు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

## ఎన్‌డిఎ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

### నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించిన కలెక్టర్




**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్ష ఆదివారం ఉదయం 1 0 :00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్ష ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష రాసేందుకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ తీరును, పటిష్ట ఏర్పాట్లను, పరీక్షా కేంద్రంలో కల్పించిన తాగునీరు, విద్యుత్, తదితర సదుపాయాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణకు సంబంధించి నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, అదనపు తహసిల్దార్ రవి, ఇతర అధికారులు ఉన్నారు.

**పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్**

జిల్లాలోని యూనివర్సిటీ ఆర్ సైన్స్ సైన్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ, అదేవిధంగా వడ్డేపల్లి లోని పింగిలి ప్రభుత్వ బాలికల డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన కేకేఎన్ సురేష్ బాబును హనుమకొండ లోని హోటల్ హరిత కాకతీయ వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు వేడుకలు




ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని సుధా హైస్కూల్‌కు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జనగామ సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అవార్డు వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్యనారాయణ, బి నరేందర్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డులు అందుకోవడం పాఠశాలకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్‌కుమార్ తెలిపారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అలాంటి గురువులను గౌరవించడం అంటే భవిష్యత్ తరాలను గౌరవించడమే అని కొనియాడారు.

## ఓ బొజ్జ గణపయ్యా.. మమ్మేల రావయ్యా

ప్రజాపక్షం/కాళేశ్వరం; వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు గ్రామ గ్రామాన,ఇంటింటా విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధల మధ్య పత్యేక పూజలు ఆచరించనున్నారు.ఇంటింటా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి వినాయకులను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిల్లిపాది ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంలోతేలనున్నారు.గణేశునికి ప్రీతికరమైనఉండ్రాళ్ళు,తీపి పధార్థాలను నైవేద్యంగా సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకోనున్నారు.

**వాడవాడలా కొలువుదీరనున్న గణనాథుడు**

వాడ,వాడలా ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాలలో కొలువుదీరనున్న వినాయకుడు నేటి నుండి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకోనున్నాడు.వినాయక మంటపాల వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టనుండగా,తొమ్మిది రోజుల పాటు భజనలు,భక్తి సంకీర్తనలతో మైకులు హోరెత్తి ఆధ్యాత్మిక వైభవం నెలకొననుంది.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు చేయూత

### శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి॥ జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న



ప్రజాపక్షం/ఖిలావరంగల్: విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నగర ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి వెంకన్న ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మీడియా ప్రతినిధులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రసాయనిక రంగులు, పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలను నివారించి మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని సూచించారు. పండగ వేడుకలను పరస్పర సహకారంతో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా నిర్వహించి నగరంలో సోదర భావం, ఐక్యతను చాటాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## కళాకారుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాపక్షం/భూపాలపల్లి: ఎన్నో సంవత్సరాలుగా సాంస్కృతిక కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిన దాన్ని రాబోయే రోజుల్లో కళాకారులను ఆదుకుంటామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ను జిల్లాకు చెందిన సాంస్కృతిక కళాకారులు, కోలాటం, భజన కళాకారులు పెద్ద సంఖ్యలో కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సాంస్కృతిక కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు లేదా ఇళ్ల సౌకర్యం, పెన్షన్, కళాకారుల భృతి, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అలాగే జిల్లాలోని దేవాలయాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కళా ప్రదర్శనలకు స్థానిక కళాకారులకే ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు వారి కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం కళాకారులు రవి పటేల్‌ను ఉద్దేశించి, భవిష్యత్తులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే కళాకారుల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడతారని ప్రశ్నించారు.దీనికి రవి పటేల్ సమాధానమిస్తూ.. బహుజన రాజ్యాధికారం సాధించిన తర్వాత కళాకారుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళలు, కళాకారులు తెలంగాణ సమాజానికి గర్వకారణమని, వారి ప్రతిభను గుర్తించి వారికి తగిన గౌరవం, అవకాశాలు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కళాకారుల సమస్యలను పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లి, వారి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు కృషి చేస్తామని రవి పటేల్ తెలిపారు. కళాకారుల రాష్ట్ర నాయకులు కుదుముల కుమార్, జాతీయ అధ్యక్షుడు వీరభద్ర స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు కుంట్ల ఉప్పలయ్య, మహిళా అధ్యక్షురాలు , జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండెర రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుదుముల రామాతోపాటుజిల్లాకోలాటం,భజన కళాకారులు పాల్గొన్నారు.

## బిసి కులగణనను వ్యతిరేకించిన బిజెపి వైఖరిని ఖండిస్తున్నాం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో బిసి,ఓబిసి కులగణన చేపట్టి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం చేస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసి కులగణనకు అనుకూలంగా తీర్మానం చేయడం హర్షణీయమని బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా జిల్లా బిసి సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి కులగణన తీర్మానానికి మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా అసెంబ్లీలో బిసి కులగణన తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా బిజెపిసభ్యులు వాక్ అవుట్ చేయడం బిసి సమాజానికి తీవ్ర నిరాశ కలిగించే విషయమని వేణుగోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.బిసిల జనాభా, సామాజికఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా లెక్కించడానికి బిసి కులగణన అత్యంత అవసరం. జనగణనలో ప్రత్యేక బిసి,ఓబిసి కాలమ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.బిసిల న్యాయమైన డిమాండ్ల కోసం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటానికి వరంగల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు.

## మంత్రి పొంగులేటి క్షమాపణ చెప్పాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: అసెంబ్లీ వేదికగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏదెల్లి శ్రీనివాస్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన వ్యక్తి మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి శాసనసభ వేదికగా తప్పుడు ఆరోపణలతో మాట్లాడడం సిగ్గుచేటు అని ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే మూల్యం చెల్లించుకోవాల్సి పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకాంక్షించారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మర్రిఆకుపై మట్టి గణపతి



ప్రజాపక్షం / నర్సంపేట: వటపత్ర గణపతికి ఉండ్రాళ్ళ లాలి అంటూ వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత మైక్రోఆర్టిస్టు పర్యావరణ ప్రేమికుడు శ్రీరామోజు జయకుమార్ గత పద్దెనిమిది సంవత్సరాలుగా పర్యావరణాన్ని పరిరక్షించాలని మట్టి గణపతులనే పూజించాలంటూ, ప్రతి ఏటా విభిన్నమైన సూక్ష్మ గణపతులను చేస్తున్న క్రమంలో ఈ సంవత్సరం వటపత్రం (మర్రిఆకు)లో 2 సెంటీమీటర్ల పరిమాణంలో బాల గణపతిని ఉండ్రాళ్ళతోలాలించి నట్లు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే నేపాల్ లో జరిగినటువంటి ఉపద్రవాలు, ఎల్ నినో లాంటి కరువులు సంభవిస్తాయన్నారు. కరువుకాటకాలను విఘ్నం చేసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా ఆవటపత్ర వక్రతుండున్ని వేడుకున్నట్లు జయకుమార్ తెలిపారు.

## గణేష్ చతుర్థి సందర్భంగా శాంతి కమిటీ సమావేశం



ప్రజాపక్షం/గోవిందరావుపేట: గణేష్ చతుర్థి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పండుగ సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించాలని ఎస్ఐ తాజుద్దీన్ కోరారు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు మత సామరస్యాన్ని కాపాడుతూ గణేష్ చతుర్థి వేడుకలను సోదరభావంతో నిర్వహించాలని తెలిపారు.

## ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి నెక్కొండ నేతలు

ప్రజాపక్షం/నెక్కొండ: ఆర్యవైశ్యుల ఐక్యత, ఆత్మగౌరవా న్ని చాటేందుకు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించను న్న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి నెక్కొండ మండలాని కి చెందిన ముఖ్య ఆర్యవైశ్య నాయకులు బయలుదేరారు. ఉప్పల్ సమీపంలో ఆర్యవైశ్యుల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న కార్యక్రమం తో పాటు అనంతరం నిర్వహించే బహిరంగ సభలో వారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తమ ప్రాధాన్యాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని మండల అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, నెక్కొండ పిసిసి మాజీ చైర్మన్ మార్గం రాములు పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొడ్డ విజయ్, పట్టణ ఆర్య సంఘం మాజీ మల్లాల రామచందర్, గందె రాజు, చారకొండ నరేష్, మండలాల ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కొనిజేటి భిక్షపతి, జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి దేసు లక్ష్మణ్, తదితరులు బయలుదేరారు.



# భూ కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

**స్వాధీనం చేసుకున్న భూములు పేదలకు పంచాలి**

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు**



**ప్రజాపక్షం/ వరంగల్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాదా బైనమా ధరణి వెబ్‌సైట్ పేరిట జరిగిన అక్రమ భూ దందాలపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత కమిషన్ ఏర్పాటు చేసి న్యాయం విచారణ జరిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వము సాదా బైనమా ధరణి వెబ్‌సైట్ ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వడం కంటే వేలాది ప్రభుత్వ భూములను పేద రైతుల భూములను తమ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ నాయకులకు భూస్వాములకు పెత్తందారులకు పట్టాలు చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు ఉండే సర్వే నెంబరు పై బై నంబర్లు వేసి దొంగ పట్టాలు చేసిందన్నారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ ప్రకరణను ప్రయోగించి రైతుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. ఈ కుంభకోణాలు బయటపడకుండా ఉండేందుకు ఆన్‌లైన్ పద్ధతి పేరుతో రెవెన్యూ శాఖలో గత 15 సంవత్సరాల వ్రాతపూర్వక రికార్డు పద్ధతిని అమలు చేయలేదన్నారు. తమ భూదందా బయటపడకుండా ఉండేందుకు పేద రైతులను అడ్డం పెట్టుకొని బయటపడాలని గత పాలకులు నాటకాలు ఆడుతున్నారన్నారు. ఒకే సర్వే నెంబర్ గల భూమికి రెండు పాస్ బుక్కులు జారీ చేయడం ఒక రైతు భూమిని మరొకరికి బదిలీ చేయడం రైతుల సొంత భూమిని 22 ఏ జాబితాలో చేర్చడం గత కెసిఆర్ ప్రభుత్వమే చేసిందని దీని వల్ల రైతులు ప్రభుత్వపరంగా పొందాల్సిన అనేక సంక్షేమ పథకాలకు దూరమయ్యారన్నారు. రైతులు తమ కుటుంబ అవసరాల కోసం బ్యాంకులో గత పాస్ బుక్‌లను తాకట్టు పెట్టలేక కొత్త పాస్ బుక్‌లు రాక కూతుర్ల వివాహాలు చేయలేక అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రైతులకు అన్యాయం చేయడంలో గ్రామ స్థాయిలో పనిచేసిన విఆర్వో నుండి మొదలు హైదరాబాదు సిసిఎల్‌ఏ ఆఫీస్ వరకు పనిచేసిన అధికారులు ఈ అవినీతి కుంభకోణాల్లో భాగస్వాములేనని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిజమైన పేద రైతుల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి వారికి పట్టా పాస్ పుస్తకాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు బీమని అనిల్ తండ్రి బీమని నరేందర్, శివరామపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం, ఆయిల్ క్యాన్‌లను అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో లేతకుల రంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కందికట్ల స్వామి, చేడుపాక కుమార్, ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, తాటికాయల భాస్కర్, భీమని యాదగిరి, బీమని రమేష్, గాదె హరీష్, తాటికాయల శ్రీనివాస్, నాగపురి సోమయ్య, మేకల మహేష్, అశోక్, యాకయ్య, మల్లేష్ గౌడ్, రామన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను శుభ్రం చేయించిన సర్పంచ్



**ప్రజాపక్షం/నెక్కొండః** నందమూరి నగర్‌లో వర్షం కారణంగా ఏర్పడిన ఇబ్బందులను గుర్తించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కాలనీలో పర్యటించారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మట్టి, వర్షపు నీటి అవశేషాలను గ్రామ పంచాయతీ సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాల సమయంలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సూచించారు.

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నవజీవన్

**ప్రజాపక్షం/ నర్సంపేట:** భారతీయ జనతా యువమోర్చా (బిజెవైఎం) వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కామగాని నవజీవన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. తన ఎన్నికకు అవకాశం కల్పించిన బిజెవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షుడు భరతవీర్, రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, కంభంపాటి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ బిజెపిని బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మట్టి గణపతుల పంపిణీ

**ప్రజాపక్షం / గన్నేరువరం :** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఉప సర్పంచ్‌తో కలిసి గ్రామ పంచాయతీ ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకోసం రసాయన వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

# కళాకారుల ఉద్యోగాలపై కాలయాపన వద్దు

**సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి**

**రాష్ట్ర ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జన్నె యుగేందర్**

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కళాకారులను ఆదుకుంటామని, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, మేనిఫెస్టోలో సైతం పొందుపరిచిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను ఆదుకుంటామని చెప్పడం కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు.

సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ర్యాలీలు, రాస్తారోకోలు చేపడతామని, అవసరమైతే చలో రవీంద్రభారతిముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని జన్నె యుగేందర్ హెచ్చరించారు. తెలంగాణ కోసం పోరాడిన కళాకారులకు న్యాయం చేయాలి. కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ చేపట్టాలి అని ఆయన స్పష్టం చేశారు.

## కిశోర బాలికలకు పోషకాహారం పరిశుభ్రతపై అవగాహన



**ప్రజాపక్షం/గూడూరుః** పోషణ మాసోత్సవాల్లో భాగంగా కిశోర బాలికలకు పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సెప్టెంబర్ 9 నుంచి అక్టోంబర్ 9 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ 12 నుంచి 26 వరకు కిశోర బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా రెండో రోజు గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో కిశోర బాలికలకు న్యూట్రిషన్ ఫుడ్ ప్రాధాన్యత సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని వివరించారు. కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం ఎంతో కీలకమని ఈవయసులో శరీరానికి అవసరమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జక్కుల మంగమ్మ అనిత సువర్ణతో విఓఎలు భారతి సుగుణ తదితరులు పాల్గోన్నారు.

## మట్టి గణపతులను పూజించి ప్రకృతిని కాపాడాలి

**వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో 200 మట్టి గణపతుల పంపిణీ**




**ప్రజాపక్షం/కొండపాక :** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో వాసవి క్లబ్ కపుల్స్ ఆర్యవైశ్య సంఘం కుకునూరుపల్లి ఆధ్వర్యంలో సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన 200 మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు, ప్రకృతి కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టి గణపతులను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని జరగకుండా కాపాడవచ్చని తెలిపారు. వినాయక నవరాత్రుల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, సినిమా పాటలకు బదులుగా భక్తి పాటలు వినిపిస్తూ హిందూ ధర్మ సంప్రదాయాలను పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి ప్రకృతిని కాపాడడంతో పాటు సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు కాచం నవీన్ కుమార్, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు ఉప్పల పాండురంగం, కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఐక్యతకు చారిత్రక నేపథ్యం



**ప్రజాపక్షం/నెక్కొండః** చంద్రగుప్తుడి కాలం నుండి మహాత్మా గాంధీ వరకు దేశ నిర్మాణంలో ఆర్యవైశ్యుల పాత్ర విశిష్టమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం అనంతరం వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ఆర్యవైశ్య నాయకులను సిఎం రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు, మానుకోట మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల ఐక్యత, సామాజిక సేవ, సమాజ అభివృద్ధిపై వారు చర్చించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గందె శ్రీనివాస్, నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, నెక్కొండ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మారం రాము, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొడ్డ విజయ్, పట్టణ మాజీ అధ్యక్షుడు మల్యాల రామచందర్, కొనిజేటి బిక్షపతి, చారకొండ నరేష్, గందె రాజులతో పాటు వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి దేసూ లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రుచులు రెస్టారెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రుచులు రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ములుగు జిల్లా ఆత్మ కమిటీ డైరక్టర్ జక్కుల రేవంత్ యాదవ్ హాజరయ్యారు రెస్టారెంట్ నిర్వహకులను అభినందించిన ఆయన వినియోగదారులకు నాణ్యమైన ఆహారం మెరుగైన సేవలు అందించి ఉన్నత స్థాయిలో ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చింత క్రాంతి ములుగు యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి యూత్ నాయుకులు గూడెపు రాకేష్ కిరణ్ పాల్గొన్నారు.

## విలేకరిపై వేలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలో ఓపత్రికలో పనిచేస్తున్న విలేకరిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో వేలేరు మండలకేంద్రానికి చెందిన సర్పంచ్ బిల్ల యాదగిరి తనకు పరువుకు నష్టం కలిగించే వార్తా కథనాన్ని ప్రచురించినందున లిఖిత పూర్వకంగా శనివారం వేలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసుపై సమగ్ర విచారణ అనంతరం కేసు నమోదు చేయడం జరుగుతోందని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో గొర్రె మృతి



**ప్రజాపక్షం / వేలేరు :** విద్యుత్ షాక్‌కు గుర్రై ఓగొర్రె మృతి చెందిన ఘటన వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సమీపంలో చోటు చేసుకుంది .స్థానికుల వివరాల ప్రకారం మేతకోసం వెళ్లిన గొర్రె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు (ఎర్త్) వైరుకు తగలడంతో విద్యుత్ ఘతానికి గుర్రై అక్కడికక్కడే మృతి చెందింది ఈఘటనతో గొర్రె యాజమాని సూత్రపు రాజకొము రయ్య,ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే వేలేరు మండలకేంద్రంలోని బొడ్రాయి సమీపంలో వినాయకుని ఏర్పాట్లు జరిగే చోట నుండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని అక్కడ ప్రమాదం వాటిల్లక ముందే వాటిని సవరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎఎన్ఎంకు క్లాస్‌మేట్స్ ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గూడూరు;** మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన దారావత్ విజయ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అప్పరాజు పల్లి ఏఎన్ంగా విధులు నిర్వహించిన విజయ మృతి పట్ల 1991–92 విద్యాసంవత్సరంలో గూడూరు ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదివిన ఆమె క్లాస్‌మేట్స్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా విజయ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన ఆమె పాత స్నేహితులు సహాధ్యాయులు తమ వంతు సహాయంగా విరాళాలు సేకరించి రూ 50 వేల ఆర్థిక సహాయాన్ని విజయ కటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్యత్తులోనూ విజయ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ చేదోడువాదోడుగా ఉంటామని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో కొరే పాపయ్య దారావత్ భద్రు బత్తుల లక్ష్మ ణ్ నూకల ఉపేందర్ ఈసం రమేష్ చుంచ బాలయ్య రజిత సుజాత బెతం లక్ష్మీ నారాయణ ఎండి రహమాత్ బాబా సీతారాం చెన్నబోయిన లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభను అవహేళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బస్వగాని అనిల్ గౌడ్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన పవిత్రమైన తెలంగాణ శాసనసభ పరువు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు అవహేళన చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బస్వగాని అనిల్ గౌడ్ గాని తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శాసనసభలో సంస్కారాన్ని కోల్పోయి, విచ్చలవిడిగా మాట్లాడడం సంస్కారానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికారం కోల్పోయామని ఆ బాధను తట్టుకోలేక శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించే చేతగాక ఇలాంటి చౌకబారు నాటకాలకు తెరలేపుతున్నారని వారిని విమర్శించారు. 22A వంటి అంశాలతో పాటు ఇతర సమస్యలపై అసెంబ్లీలో చర్చించవలసిన బాధ్యతను విమర్శించి కట్టు కథలు అల్లుతున్నారని వారు పేర్కొన్నారు. మా కసెంబ్లీ నివసించుకోవాలనుకుంటే ఎక్కడైనా నిరసించుకోవచ్చు కానీ అసలు అసెంబ్లీని ఎగతాళి చేసే విధంగా మా అసెంబ్లీ పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం వారి 10 సంవత్సరాల అహంకారపూరితమైన పాలనకు నిదర్శన మని వారు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు సమాజ సేవ కోసం ఆలోచించి రాష్ట్ర ప్రజల మేలు కోసం ఆలోచించి, శాసనసభ సభను సజావుగా నిర్వహించినందుకు ముందుకు సాగే విధంగా ప్రవర్తించాలని వారు వివరించారు. మానవతా దృక్పథంతో బీఆర్ఎస్ నాయకులు ప్రవర్తించే విధంగా సిగ్గు తెచ్చుకోవాలని ఆయన ఆయన హి తవు ఫలితాలు.

# నారాయణగిరి గ్రామంలో జోరుగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు

### ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసిన లబ్ధిదారులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా ఆదివారం పలువురు లబ్ధిదారులు గృహ నిర్మాణాల కోసం ముగ్గులు పోసుకున్నారు. నారాయణగిరి గ్రామంలో లబ్ధిదారులు దబ్బేట సుప్రియ, వక్కల రజిత నూతన గృహ నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, వల్లపురెడ్డి రాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి,వార్డ్ మెంబర్ రజినీకాంత్, కాంగ్రెస్ నాయకులు వక్కల వీరన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, 4వా వార్డు సభ్యుడు గంటే కృష్ణ, పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాం తరలిపోతుందని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బిఆర్ఎస్ నాయకులు గ్యాస్ గోదాం తరలిపోతుందంటూ నిరసనలు,ఆందళనలు చేస్తున్నారని కాంగ్రేస్ నాయకుడు బుర్రి శివరాజ్ ఆదివారం ప్రకటనలో ఆరోపించారు.గ్యాస్ ఏజెన్సీ విషయంలో వాస్తవాలను తెలుసుకోకుండా రాజకీయ లబ్ది కోసం రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు.గ్యాస్ రీఫిల్లింగ్ సిలిండర్లపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ కొన్ని ప్రజా సంఘాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమే అని తెలిపారు.ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ స్పందించి సంబందిత అధికారులను వివరణ కోరుతూ తాత్కాలిక విచారణ వేవారని స్పష్టం చేసారు.విచారణ ప్రక్రియలో భాగంగానే తాత్కాలికంగా కొన్ని రోజులు సరఫరా బాద్యతలను జిల్లా కేంద్రంలోని మరో ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపా రు.గ్యాస్ అదనపు వసూళ్లపై వాటాల కోసం రాద్ధాంతం చే స్తున్నారా అని ప్రశ్నించారు.ప్రజలపై ప్రేమ ఉంటే అదనపు వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడాలని హితవు పలికారు. మండలకేంద్రంలో గ్యాస్ గోదాం మంజూరు చేయించిందే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అని ఎలాంటి ఆధారాలు లేకుండా మంత్రిపై బురద జల్లడం సరికాదని తెలిపారు.సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్థానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మహాదేవపూర్‌లోనే గ్యాస్ గోదాం కొనసాగుతుందని స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు.

# డాక్టర్ ఎం రాజాకు ''బెస్ట్ డాక్టర్ ఆఫ్ ది ఇయర్ 2026''అవార్డు



**ప్రజాపక్షం/ములుగు:** ప్రముఖ మీడియా సంస్థలు హెచ్ఎంటివి, ది హాన్స్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక హెల్త్ కేర్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ ఎం రాజా "బెస్ట్ డాక్టర ఆఫ్ ది ఇయర్ 2026" అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులను ఘనంగా సత్కరించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, నవజాత శిశువుల వైద్యం, అత్యవసర శిశు వైద్య సేవలలో డాక్టర్ రాజా చూపిస్తున్న అంకితభావం, అత్యాధునిక వైద్య విధానాలతో వేలాది చిన్నారుల ప్రాణాలను నిలబెడుతున్న తీరు, నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న సేవదలను గుర్తిస్తూ ఈ అత్యున్నత పురస్కారాన్ని అందజేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టరేట్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్, నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు డాక్టర్ తాడూరి గంగాధర్ చేతుల మీదుగా డాక్టర్ ఎం రాజా స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా మాట్లాడుతూ తనను ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసిన హెచ్ఎంటివి ది హాన్స్ ఇండియా యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, ఇది తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో కూడా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ రాజా కి బెస్ట్ డాక్టర్ ఆఫ్ ది ఇయర్ 2026 అవార్డు రావడం పట్ల పలువురు ప్రముఖ వైద్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, రోగుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

## మల్లాది శ్రీరామ్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ శిశువైద్యులు డాక్టర్ మల్లాది శ్రీరామ్ రెడ్డి ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై ఎమినెంట్ పీడియాట్రిషన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




అందుకున్న సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం ఆయనను ప్రత్యేకంగా సన్మానించి ఘనంగా సత్కరించారు.చిన్నారులకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ, వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ మల్లాది శ్రీరామ్ రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు.

## 16,17 తేదీలలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడలు

**ప్రజాపక్షం / వేలేరు :** మండలస్థాయిలో ఈనెల 16,17 తేదీలలో వేలేరు మండలకేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించనున్న అండర్ 14,17 సంవత్సరాల ఎస్‌జిఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలని మండవిద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈసంధర్భంగా ఎఇఒ మాట్లాడుతూ ఈనెల 16న బాలికలకు,17బాలురులకు కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ క్రీడలు నిర్వహించ బడుతాయని ఈక్రీడలు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కమిషనరేట్ సిసిగా ఇషాక్.. పిఆర్‌ఒగా తిరుపతి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :**వరంగల్ పోలీసు కమిషనరేట్ క్యాంపు క్లర్క్ (సిసి)వేణుగోపాల్ రావు, పౌర సంబంధాల అధికారి (పిఆర్‌ఒ) మోహన కృష్ణపై బదిలీ వేటు పడింది. వారి స్థానంలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తున్న ఏవో ఇషాక్ ను కొత్త సిసిగా, పిఆర్‌ఒగా సుబేదారి పిఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ తిరుపతిని వరంగల్ పోలీసు కమిషనర్ ఎన్. శ్వేత నియమించారు. ఈమేరకు శనివారం పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

## పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలో ని పటేల్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దేవరాయ సంపత్ మానస దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాదం విజయ మనోహర్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ మంద శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ వంగ ఉప్పలయ్య, మండల సెక్రెటరీ కిషన్ లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు వారు తెలిపారు. ఇలాంటి పెళ్లి రోజులు జరుపుకోవాలని, వారు దేవుని కోరారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రజాపక్షం/కాటారం;** మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపడుదామని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.నేటి నుండి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మంటపాల వద్ద పర్యావరణ రహిత పూజా సామాగ్రినే వినయోగించాలని సూచించారు.మంటపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు.గణనాధుని కరుణ కటాక్షాలతో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/మెదక్:** వినాయక చవితి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శ్రీ సుభాష్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వినాయకుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన వైస్ చైర్మన్



**ప్రజాపక్షం / మెదక్ :** మెదక్ పట్టణం నవాపేట్ వీధిలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు పనులు నాణ్యత తో చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల సమయంలో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని నరేష్ గౌడ్ తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ ఇటీవల యాక్సిడెంట్ లో మృతి చెందారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్* గారికి తెలియజేయగా ఆదివారం రోజున గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి *5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి చిన్న పిల్లల పేరుపై 10000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్ , వార్డు మెంబర్ పెంటయ్య, నరేష్, మహేందర్, అశోక్, ఎల్లం, సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడుకి ఘనమైన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రం లోని శ్రీ అభయ రామాలయం కాలనీలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాన్ని ఆదివారం ఆధునిక అలంకరణలతో, విద్యుత్ కాంతులతో సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు, దేవులపల్లి ఉపసర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాలనీవాసుల సహాయ సహకారాలతో కులమతాలకు అతీతంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు మండపాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాలనీలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్వహణ పనుల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ రామాలయం కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి




**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్‌గౌడ్ సతీమణి అన్నం, అనురాధ హైదరాబాద్ కొంపల్లిలో మృతి చెందడంతో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ అంతిమయాత్రలో మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకులు మినుపూర్ బాలగౌడ్, ఏడుపాయల మాజీ చైర్మన్ లు పట్లోళ్ల, విష్ణువర్ధన్‌రెడ్డి, సాతెల్లి, బాలగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి, తాజా సర్పంచ్ సాయిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాబాగౌడ్, అంతోని, అనిల్‌రెడ్డి,దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి...



**ప్రజాపక్షం/రామాయంపేట:** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్టించాలని మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ అధ్వర్యంలో ఆదివారం ప్రజలకు మట్టి వినాయకుల ప్రతిమలను అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలకు బదులుగా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈకార్యక్రమం చేపట్టినట్లు నాగరాజు తెలిపారు. అందులో బాగంగా సుమారు రెండు వేల ప్రతిమలను వార్డుల వారిగా పంపిణీ చేయడంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందించేందుకు వీలుగా పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల హనుమాన్ దేవాలయంలో ప్రతిమలను ఉంచడం జరిగిందన్నారు. మట్టి గణపతుల తయారీ ద్వారా సంప్రదాయంగా మట్టి విగ్రహాలను తయారు చేసే కులవృత్తుల వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు రవినాయక్, పుట్టి సందీప్, శంకర్‌గౌడ్, రంజిత్, కోఅప్షన్ సభ్యులు గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, గణేష్, దాకి స్వామి, చింతల స్వామి, చింతల యాదగిరి, బైరం కుమార్, సుకుమార్, మోబిన్, బిఆర్ఎస్ నాయకులు మద్దెల రమేష్, బీసీ సంఘం నాయకులు మెట్టు గంగారాం, పచ్చంటి రాముతో పాటు తదితరులు ఉన్నారు.

## ఆదరణకు నోచుకోని సహజ సిద్ధ మహాగణపతులు



**ప్రజాపక్షం/కొండపాక :** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన మహాగణపతి విగ్రహాలు ఆదరణకు నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ సరైన సంరక్షణ లేక భక్తులకు, నిత్య పూజలకు దూరంగా ఉన్నాయి. మంగోలు అటవీ ప్రాంతంలో ఉన్న చింతామణి మహాగణపతి విగ్రహం ప్రకృతి ఒడిలోనే ఉండగా, ఎండ, వర్షాలకు గురవుతోంది. అదే విధంగా మాత్పల్లి అటవీ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో ఉన్న నాగబంధ మహాగణపతి విగ్రహం కూడా సరైన సంరక్షణ లేకుండా ఉంది. ఈ సహజ సిద్ధ మహాగణపతి విగ్రహాలకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో గణపతి సరస్వతి స్వామీజీ ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఇక్కడ సహజంగా ఏర్పడిన గణపతి విగ్రహాలు ఎంతో విశిష్టమైనవని తెలిపినట్లు స్థానికులు చెబుతున్నారు. చింతామణి మహాగణపతి విగ్రహం ప్రతి సంవత్సరం చింతాకు పరిమాణంలో పెరుగుతుందని, భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్వామీజీ వివరించినట్లు వారు తెలిపారు. ప్రతి ఏటా వినాయక చవితి పండుగ ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ, ఈ సహజ సిద్ధ మహాగణపతి విగ్రహాల అభివృద్ధి, సంరక్షణపై అధికారులు ఇప్పటివరకు ప్రత్యేక దృష్టి సారించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకుని సహజ సిద్ధ మహాగణపతి విగ్రహాల వద్ద దేవాలయాలు నిర్మించి, వాటిని సంరక్షిస్తూ భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ పీర్లపల్లి గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**ప్రజాపక్షం/ జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా కెసిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా మాడమైన కనకయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధానకార్యదర్శిగా ఎర్ర సాయిలు, కార్యదర్శిగా కుందన వెంకటరాజు,కోశాధికారి నూనె కనకయ్య, సభ్యులుగా రామరాజు, కొండల్‌రెడ్డి,అక్బర్, చింతకుంట వీరమల్లు, రొయ్యల కనకయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఓంప్రకాశ్, ఉపసర్పంచ్ మల్లికార్జునరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**ప్రజపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు, ఓడి బియ్యం, నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ధర్మకర్తలు ప్రభాకర్ చారి, మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల మాణిక్య రెడ్డి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, సతీష్ గౌడ్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ పై జరిగిన నక్సల్స్ దాడిలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఆదివారం ఠాణాలో ఉన్న అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. నాటి దాడిలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ రఘునందన్, కానిస్టేబుళ్లు అబిద్ హుస్సేన్, ప్రసాద్, నర్సింలు, రాంచందర్ లు వీర మరణం పొందారు. ఈ మేరకు వారిని స్మరించుకుని ఆదివారం వారి కుటుంబీకులకు ఠాణాలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివన్నారు. నాటి ఘటనలో ఐదుగురు పోలీసులు అమరులు కావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తుక్కయ్య, కానిస్టేబుళ్లు అనిల్, నాగలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో కురిసిన వర్షానికి శివ్వంపేటకు చెందిన కొండ సంపత్‌కుమార్‌కు చెందిన పెంకుటిల్లు ఆదివారం మద్యాహ్నం కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బట్టలు, నిత్యవసర సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి ద్వంసమయ్యాయి. అదృష్టవశావత్తు ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితవ్యక్తి జర్నలిస్టు సంపత్‌కుమార్ అన్నారు. జరిగిన నష్టంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఉందని, స్థానికులు, తోటి జర్నలిస్టులు సంపత్‌ను పరామర్శించారు. అధికారులు ఘటనపై స్పందించి వెంటనే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో చోరీ..



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు.శనివారం రాత్రి ఆలయానికి తాళం వేసిన అనంతరం దొంగలు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి నరేష్ తాళాలు పగిలి ఉండటాన్ని గుర్తించి వెంటనే గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆలయంలోని అమ్మవారి ఆభరణాలను పరిశీలించగా అర తులం బంగారు మంగళసూత్రం, 16 తులాల వెండి కిరీటం, రెండు తులాల వెండి ముక్కుపుడక కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సుభాష్ గౌడ్ సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించి ఆధారాలను సేకరించారు. గుర్తుతెలియని దుండగుల కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## మాజీ నక్సలైట్ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్ బంధారపు చంద్రన్న (మల్లన్న) రాజన్నల తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగినేని జగన్ మోహన్ రావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసప్త కుటుంబ సభ్యులను ఓదార్పి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విధేయతకు దక్కిన గౌరవానికి స్నేహితుల సన్మానం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** (ఎలిగేడు ) ఎమ్మెల్యే విజయరమణారావుకు విధేయుడుగా ఉంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్యాల రమేష్ ను తన స్నేహితులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఎలిగేట్ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్ గా ఎన్నికైన పొట్యాల రమేష్ ను తనతో పాటు విద్యనభ్యసించిన టెన్త్ క్లాస్ మెంట్స్ ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడాల కిరణ్, మహేందర్ రెడ్డి,సతీష్,శ్రీనివాస్, రాము చారి, శేఖర్,మోహన్, శ్రవణ్, కప్పల సతీష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ఇటీవల మరణించిన అలిశెట్టి బుచ్చవ్వ ద్వాదశ దినకర్మ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు దుండే మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై, బుచ్చవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చవ్వ మరణం వారి కుటుంబానికి తీరని లోటని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,సంఘం సభ్యులు,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### పేద కార్మికులను నమ్మించి రూ.10 కోట్లు మోసగించారు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** తనపై కొందరు వ్యక్తిగత ద్వేషంతో కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారని,ఆధారాలు లేని ఆరోపణలు గుప్పిస్తే చట్టపరంగా కోర్టు నోటీసులు పంపిస్తామని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం తీవ్రంగా హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య,లంక సదయ్య,బొంకూరి మధు వ్యవహార శైలి,వారి ఏకపక్ష తీరు నరిగా లేకపోవడం వల్లే తాను ఆ సంఘం నుండి బయటకు రావాల్సి వచ్చిందన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా,నిజాయితీగా పని చేసేందుకు జిల్లా స్థాయిలో మహనీయుల ఆశయ సాధన సంఘాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నట్లు స్పష్టం చేశారు. తాను సెప్టెంబర్ 4న పెద్దపల్లి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గురించిన వ్యాఖ్యల్లో ఏమైనా పొరపాట్లు దొర్లి ఉంటే వాటిని ఉపసంహరించుకుంటున్నానని, ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని ఈ సందర్భంగా కోరారు. గుండారం ప్రాంతంలో ఉద్యోగాల పేరిట తాను స్కామ్ చేశానడం పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. సుల్తానాబాద్‌కు చెందిన చిలక రాజేశం అనే వ్యక్తి బాధితుల వద్ద డబ్బులు వసూలు చేయగా,తలెత్తిన వివాదంలో కమాన్ పూర్ ఎస్.ఐ సూచన మేరకు తాను మధ్యవర్తిగా ఉండి బాధితులకు న్యాయం చేసేందుకు తన సొంత డబ్బులు 90వేలు చెల్లించినట్లు వివరించారు.తనపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు భౌతిక దాడులకు ప్రయత్నిస్తున్నారని,తనకు ఎలాంటి ప్రాణహాని లేదా నష్టం వాటిల్లినా దానికి పూర్తి బాధ్యత మామిడిపల్లి బాపయ్య,బొంకూరి మధు, లంక సదయ్య లదేనని బొంకూరి కైలాసం సంచలన వ్యాఖ్యలు చేశారు.

# రైస్ మిల్లు యజమానులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గత 4 రోజులుగా తమ సమస్యలుపరిష్కరించాలని సమ్మె చేస్తున్న రైస్ మిల్లు యజమానులకు మద్దతుగా ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ రైస్ మిల్స్ ప్రాంతం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావుమాట్లాడుతూ రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి,సమ్మెను నివారించి,పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల మంది,పెద్దపల్లి జిల్లాలో 8వేల మంది కుటుంబాలు రైస్ మిల్లు పరిశ్రమపై ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. గుమస్తాలు, ఆపరేటర్స్,మహిళా కూలీలు, లారీ డ్రైవర్స్,హమాలీలు తదితర కేటగిరీలుగా పనిచేస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లు యజమానులకు రావలసిన తొమ్మిది వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టారని, ఇంకా అనేక సమస్యలు రైస్ మిల్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని, వీటన్నింటికీ పరిష్కారం చూపించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. అందుకే రైస్ మిల్లు యజమానులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెను నివారించి, పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ మాతంగి రాజమల్లు,రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌపుండ్ల బ్రహ్మచారి,బండారి స్వామి, బచ్చన్ దేవ్, స్వామి, లింగయ్య, సది, మహేష్, శీను, మహేందర్, విలాస్, శంకరయ్య, రమేష్, ఓదెలు, కుమార్, సంపత్, ప్రభాకర్, ఎల్లయ్య, రవీందర్, రాజు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/రామగిరి:** సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ విమోచన చరిత్రలో అత్యంత కీలకమైన రోజు. బిజెపి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాజీ మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయింది. తెలంగాణ ప్రభుత్వ స్టేట్ పాఠ్యపుస్తకాల్లో కూడా సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనమైనట్లు స్పష్టంగా ఉంది తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం"గా కాకుండా ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోంది. ప్రభుత్వం 2024లో ఇదే విషయాన్ని అధికారికంగా ప్రకటించింది; 2025లో కూడా అదే పేరుతో కార్యక్రమాలు నిర్వహించింది. తెలంగాణబీజేపీ తరపున డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 17ను "తెలంగాణ విమోచన దినోత్సవం"గా అధికారికంగా గుర్తించాలి.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలి.నిజాం వ్యతిరేక పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం విమోచన పోరాట చరిత్రను పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మరింత స్పష్టంగా బోధించాలి.తెలంగాణ విమోచన పోరాటానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలి.బదులుగా "ప్రజా పాలన దినోత్సవం పేరుతో కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో నిర్వహించాలబీజేపీ ఉద్యమ నినాదం:సెప్టెంబర్ 17 – తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలి అమరవీరుల త్యాగాలకు గౌరవం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# మట్టి గణపతుల పంపిణీ



**ప్రజాపక్షం/ధర్మపురి :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపురి పట్టణంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నందీచౌక్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐ సదాకర్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు."మట్టి గణపతి–పర్యావరణానికి మేలు" అనే సందేశంతో ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను అందిస్తున్నామని తెలిపారు. . కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బోగ రవికుమార్, కస్తూరి రాజన్న,బండారి లక్ష్మణ్, పల్లర్ల సురేందర్,తిరుమందాస్ సత్యనారాయణ,సంగి మాధవ్, కలకోట రాజు,మండలోజు సూరజ్,సుంకు మధుసూదన్, రాగూర్ రాకేష్, మరియాల అనూష,రాపర్తి ప్రభాకర్, దివిటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐపిసి బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా

### ఎఐపిసి జిల్లా అధ్యక్షుడు కమ్మగోని చౌదరి గౌడ్



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కమ్మగోని చౌదరి గౌడ్,హైదరాబాద్‌లో ఏఐపిసి జాతీయ చైర్మన్ మధుయాష్కీ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో సంస్థాగత పురోగతి, భవిష్యత్ కార్యక్రమాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కమ్మగోని చౌదరి గౌడ్ మాట్లాడారు.మధుయాష్కీ గౌడ్ దిశా నిర్దేశంలో ఏఐపిసి దేశవ్యాప్తంగా ప్రజల్లో,వృత్తి నిపుణుల్లో మరింత విశ్వసనీయతను పొందుతూ, సంస్థాగతంగా కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నేటి నుండి గ్రామగ్రామాన కొలువు దీరనున్న గణనాథులు!



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ముత్తారం మండలంలోని గ్రామగ్రామాన గణనాథులు సోమవారం నుండి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ విగ్రహాలను ఆదివారం సాయంత్రం ముత్తారం మండలానికి తరలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లంబోదరుడికి ఘన స్వాగతం పలికారు.మహిళలు మంగళ హారతులు పట్టగా, యువకుల ఆటపాటలు, డప్పు వాయిద్యాల మధ్య గణేశ్ విగ్రహాలను మండపాల వద్దకు చేర్చారు.నేటి నుండి తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో ఈ నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా సాగనున్నాయి.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి!



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా మద్దిర్యాల సర్పంచి ముక్కెర రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా గాదె స్రవంతి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా గుంట బాపులను కూడ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం నూతన అధ్యక్షుడు ముక్కెర రాజమౌళి మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సహకారంతో అంతర్గాం మండలంలోని గ్రామాలు, ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు పంచాయతీ పాలకవర్గాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల కమిటీ నూతన కార్యవర్గానికి పలువురు సర్పంచులు అభినందనలు తెలిపారు.

# మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి



మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాజా కృష్ణ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మట్టితో చేసిన వినాయక ప్రతిమలకు పూజలు అందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మట్టితో చేసిన వినాయక ప్రతిమలను మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు,ఈర్ల స్వరూప శేఖర్, కందునూరి సమత కుమార్,అమీర్శెట్టి శ్రావణి రాకేష్, గాదాసు మంజుల రవీందర్,గరిగే శోభ శ్రీనివాస్,తొర్రికొండ ప్రభాకర్,మున్సిపల్ సిబ్బంది,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.